క్లుప్తంగా

వర్ష'పాత' నమోదు కేంద్రాలు



బాల్కొండ : వర్షపాత నమోదు కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఉమ్మడి బాల్కొండ మండల పరిధిలో వర్షపాత నమోదు కేంద్రాలు రెండు ఉన్నాయి. ఒకటి ఎస్సారెస్పీలో సీడబ్ల్యూసీ అధికారుల ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న మరో వర్షపాత నమోదు కేంద్రం శిథిలావస్థలో ఉన్నా పట్టించుకోవడం లేదు. దీంతో వర్ష పాతం వివరాలు కూడా సరిగా నమోదు కావడం లేదనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.

హైదరాబాద్ పోలీసుల విచారణ

బోధన్‌టౌన్: పట్టణంలో ఓ వ్యక్తి చోరీ చేస్తున్న ద్విచక్ర వాహనాలను హైదరాబాద్, విజయవాడలో విక్రయిస్తున్నారనే సమాచారంతో ఆదివారం హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు బోధన్‌లో విచారణ చేపట్టి నట్లు తెలిసింది. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వివరాలు సేకరించినట్లు సమాచారం. ఈ విషయమై స్థానిక పోలీసుల దృష్టికి తీసుకెళ్లగా సమాధానం చెప్పకుండా దాటవేశారు.

పార్కులో శ్రమదానం



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పార్కులో పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోసికొండ అశోక్, ఉపాధ్యక్షుడు సుంకే శ్రీనివాస్, కార్యదర్శులు కొంతం రాజు, లోచారం సాయన్న, కాలనీ పెద్దలు ఎర్ర భూమయ్య, కుమార్, జక్క లక్ష్మణ్, మహమూద్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక



నందిపేట్(ఆర్మూర్): లయన్స్ క్లబ్ నందిపేట నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా దారం భూమన్న, గోపినాథ్, ట్రెజరర్‌గా చిన్నయ్య ఎన్నికయ్యారు. అనంతరం నందిపేటలో సొంత ఖర్చులతో బస్‌సెల్టర్ నిర్మించిన శౌరిబాబును సన్మానించారు. కార్యక్రమంలో బస్వేశ్వర్‌రావు, పెంటయ్య, నరసింహరాజ్, లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ ఎం.శంకర్, జోన్ చైర్మన్ నాగేశ్వర్‌రావు, నందిపేట లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పంపిణీ చేయాలి



మోస్రా: తెల్ల రేషన్‌కార్డు లబ్ధిదారులకు రేషన్ బియ్యం వెంటనే పంపిణీ చేయాలని సీపీఎం వర్ని ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ డిమాండ్ చేశారు. ఆదివారం మోస్రాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ నుంచి పంపిణీ చేయాల్సి ఉన్నా ఇప్పటికీ ఇవ్వకపోవడంతో పేదలు పస్తులుండే పరిస్థితి ఏర్పడిందన్నారు. సమావేశంలో నాయకులు మేకల మల్లేష్, నరేందర్ పాల్గొన్నారు

గ్రంథాలయ భవనానికి నిధులు మంజూరు

నందిపేట్(ఆర్మూర్): నందిపేటలో గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ. 48 లక్షలు మంజూరైనట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్ తెలిపారు. మంజూరైన నిధుల్లో అవసరమైన పుస్తకాలు కూడా సమకూర్చనున్నట్లు వెల్లడించారు.

వన భోజనాల సందడి



ఎడపల్లి: మండలంలో పలు గ్రామాల్లో వన భోజనాలకు వెళ్లారు. బాపునగర్ ఎంఎస్సీ ఫారం ప్రధాన రహదారి పక్కనే వన భోజనాలు చేసి సంతోషంగా గడిపారు.

పంచాయతీలకు కొత్త భవనాలు

- డొంకేశ్వర్ మండలంలో ఐదు పంచాయతీలకు రూ. 20 లక్షల చొప్పున నిధులు మంజూరు
- నిర్మాణాలు పూర్తయితే తప్పనున్న ఇబ్బందులు



మారంపల్లిలో శిథిలావస్థకు చేరిన పంచాయతీ భవనం

డొంకేశ్వర్(ఆర్మూర్): గ్రామ పంచాయతీలకు సొంత భవనాల కల త్వరలో నెరవేరనుంది. అద్దె అవస్థలు, సొంత బిల్డింగ్ లేదనే బాధలు తప్పనున్నాయి. ఎందుకంటే డొంకేశ్వర్ మండలంలో పలు గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు మంజూరయ్యాయి. మారంపల్లి, తొండాకూర్, జీజీ నడ్కుడ, చిన్నయానం, కోమట్‌పల్లి కలిపి మొత్తం ఐదు పంచాయతీలకు సొంత భవనాలను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. అయితే, ఈ జీపీ భవనాలను ఉపాధిహామీ పథకం కింద పంచాయతీ రాజ్ శాఖ అధికారులు నిర్మించనుండగా, ఒక్కోదానికి రూ.20 లక్షలు కేటాయించింది. మారంపల్లి, జీజీ నడకుడా పంచాయతీలు శిథిలావస్థకు చేరుకోగా, చిన్నయానం, తొండాకూర్, కోమట్‌పల్లి జీపీలు కమ్యూనిటీ భవనాల్లో అద్దెకు సాగుతున్నాయి. భవనాలు సరిపోక పాలకవర్గ సమావేశాలకు, గ్రామ సభలకు ఇబ్బందిగా మారింది. సొంత భవనాలున్న దగ్గర అవి శిథిలావస్థకు చేరడంతో స్లాబు పెచ్చులూడి ఎప్పుడు మీద పడుతాయోనని భయంగా పని చేస్తున్నారు. ఎట్టకేలకు కొత్త భవనాలు మంజూరు కావడంతో సంబంధిత గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సొంత భవనాలతో అన్ని కష్టాలకు త్వరలో చెక్ పడనుందని పేర్కొంటున్నారు. ఐతే, చిన్నయానంలో జీపీ బిల్డింగ్ కట్టేందుకు అనువైన స్థలాన్ని వెతుకుతున్నారు. ఉపాధిహామీ నిధులతో చేపట్టనున్న జీపీ కొత్త భవన నిర్మాణాలు టెండరు పద్ధతిలో చేయడం లేదు. వీటిని నామినేషన్ పద్ధతిలోనే నిర్మించనున్నట్లు పంచాయతీరాజ్ ఏఈ బాలాజీ వెల్లడించారు. వీలైనంత త్వరగా భవన నిర్మాణాలను పూర్తి చేయడానికి చర్యలు చేపడుతామని 'సాక్షి'తో పేర్కొన్నారు. అయితే, ఉపాధి హామీ నిధుల బిల్లులు త్వరగా రావడంలేదనే ఉద్దేశంతో జీపీ భవనాలను కట్టేందుకు ఎవరు సుముఖత చూపడం లేదని తెలుస్తోంది. రూ.20 లక్షలు సరిపోవని, బడ్జెట్‌ను పెంచాలని కోరుతున్నారు.

హర్షణీయం



మారంపల్లికి కొత్త పంచాయతీ భవనం మంజూరు కావడం హర్షణీయం. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కృషితో నిధులు మంజూరయ్యాయి. పనులు త్వరగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

–పొట్టవత్రి రాజగంగు, ఎంపీటీసీ, మారంపల్లి

లక్కీ డ్రా స్కామ్‌పై మంత్రి బాధ్యత వహించాలి



మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

మోర్తాడ్(బాల్కొండ): లక్కీ డ్రా పేరుతో నిర్వహించిన దోపిడీ వెనుక బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు ఉన్నారని అందుకు మంత్రి ప్రశాంత్‌రెడ్డి బాధ్యత వహించాలని ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్కీమ్‌ల నిర్వాహకులు బీఆర్‌ఎస్‌లో వివిధ పదవుల్లో ఉండటంతో పోలీసులు వారిపై చర్యలు తీసుకోలేక పోతున్నారని ఆరోపించారు. స్కీమ్ ఏజెంట్లుగా వ్యవహరించి సభ్యుల నుంచి తీవ్ర వత్తిళ్లు ఎదుర్కొంటూ నిర్వాహకుల నుంచి ఛీత్కారానికి గురైన బాధితులు కార్తీక్, ప్రవీణ్‌లతో కలిసి సునీల్‌రెడ్డి ఆదివారం ప్రజానిలయంలో విలేకరులతో మాట్లాడారు. స్కీమ్‌ల పేరిట రూ.కోట్ల సొమ్ము దోచుకుంటున్న విషయంపై తాను గతంలోనే హెచ్చరించినా మంత్రి పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. స్కీంల సొమ్మును ప్రజలకు తిరిగి ఇవ్వకపోతే మంత్రి ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు.

అభివృద్ధిని జీర్ణించుకోలేక మంత్రిపై ఆరోపణలు



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

వేల్పూర్: బాల్కొండ నియోజకవర్గంలో ఏది జరిగినా అందుకు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి ఆపాదించడం ప్రతిపక్షాలకు అలవాటుగా మారిందని మండల బీఆర్‌ఎస్ నాయకులు విమర్శించారు. జిల్లా ఆర్‌టీఏ సభ్యుడు రేగుల్ల రాములు, ఉపసర్పంచ్ పిట్లసత్యం, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు బబ్బూరు ప్రతాప్‌రెడ్డి తదితరులు ఆదివారం స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజవర్గంలో మంత్రి చేపట్టిన అభివృద్ధి పనులను చూసి జీర్ణించుకోలేక ఆరోపణలు చేస్తున్నారనన్నారు. స్కీములు పెట్టాలని మంత్రి ఎక్కడైనా చెప్పారా అని ప్రశ్నించారు. స్కీముల పేరుతో మోసగించిన వారిపై పోలీసులు చట్టపంరగా చర్యలు తీసుకోవచ్చన్నారు. సమావేశంలో నాయకులు కుమ్మరి రాజన్న, పడాల గంగాధర్‌గౌడ్,తాల్ల రాజన్న, బీమ రాజేందర్, బీమ మోహన్ పాల్గొన్నారు.

తెలంగాణలో అధికారంలోకి వస్తాం

ఎంపీ అర్వింద్



మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

పెర్కిట్(ఆర్మూర్) : ప్రస్తుతం ఆర్మూర్ అసెంబ్లీతో పాటు రాష్ట్రంలో అధికారం రావడం ఖాయమైపోయినట్లు కనిపిస్తుందని ఎంపీ అర్వింద్ అన్నారు. ఆలూర్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన టిఫిన్ బైటక్ కార్యక్రమానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కాషాయ జెండాను ఎగురవేయడానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ నేతృత్వంలో 370 ఆర్టికల్, ట్రిపుల్ తలాక్ రద్దుతో పాటు భవ్యమైన రామ మందిర నిర్మాణం జరిగిందన్నారు. అలాగే రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఉమ్మడి పౌరస్మృతి ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు. అలాగే తనను ఎంపీగా గెలిపించిన ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలకు ఈ సందర్భంగా అర్వింద్ కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగా రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి అల్జాపూర్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి, బీజేపీ ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతుల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పైడి రాకేష్ రెడ్డి, విజయభారతి, జెస్సు అనిల్, కంచెట్టి గంగాధర్ తదితరులు ఉన్నారు.

స్పీకర్‌కు పీసీసీ చీఫ్ క్షమాపణ చెప్పాలి



రుద్రూర్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



చందూర్‌లో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నేతలు

రుద్రూర్: స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆయన తనయులపై దుర్భాషాలాడిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కోటగిరి, రుద్రూర్, పోతంగల్, వర్ని మండల కేంద్రాల్లో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేశారు.

అసత్య ప్రచారం చేస్తే క్షమించం

స్పీకర్ పోచారంపై అసత్య ప్రచారం చేస్తే సహించబోమని చందూర్, మోస్రా మండలాల బీఆర్‌ఎస్ నాయకులు హెచ్చరించారు. మీడియాతో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి పిట్టల దొరలాగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. నోటికి వచ్చినట్టు మాట్లాడితే ప్రజలు గుణపాఠం చెపుతారన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



నందిపేటలో..

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలంలోని గోవిందపేట్, నందిపేట్ మండలంలోని వెల్మల్ గ్రామాలకు చెందిన విశ్వబ్రాహ్మణ, రజక, గంగపుత్ర, మాదిగ సంఘం సభ్యులు, బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. అంకాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వారిని కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు.

నందిపేట్(ఆర్మూర్): నందిపేట మండలంలోని వెల్మల్ గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కోమన్‌పల్లి రాజన్న, కేజీ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ హోదాలో రాజకీయ విమర్శలా?



వర్నిలో కేసీఆర్, పోచారం దిష్టి బొమ్మలను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రుద్రూర్: ఉచిత విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ స్పీకర్ హోదాలో ఉన్న పోచారం శ్రీనివాసరెడ్డి రాజకీయ విమర్శలు చేయడం సమంజసం కాదని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, డీసీసీ డెలిగేట్ యలమంచిలి శ్రీనివాస్‌రావ్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం వర్నిలో కాంగ్రెస్ నాయకులు సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం దిష్టి బొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్ బాబా, గంగా ప్రసాద్, కాసుల రోహిత్, చందా దత్తు బానోత రమేష్, కిషన్, సుధాకర్, వినోద్, వాసు, రాజు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పునరుద్ధరణ పనులు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ పాత చెరువు పునరుద్ధరణ పనులను ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. చెరువులో పూడిక పేరుకుపోవడంతో నీరు కలుషితంగా మారడంతో పునరుద్ధరణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్, వైస్ చైర్మన్ షేక్ మున్ను, కౌన్సిలర్లు లిక్కి శంకర్, మురళిధర్ రెడ్డి, మందాపురం సుభాష్ గౌడ్, బెన్ని గంగా మోహన్, లింగా గౌడ్, కామని నరేష్, చిన్న నర్సింలు పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నల్ల పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



ఆర్మూర్: ఆర్మూర్‌లోని నల్ల పోచమ్మ ఆలయంలో ఆదివారం ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాలు వచ్చి పాడి పంటలు సంవృద్ధి పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు వెల్లడించారు. ఆయనతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్, కౌన్సిలర్ గంగామోహన్‌చక్రు, నాయకులు పండిత్ ప్రేమ్, పోలసుధాకర్, పండిత్ పవన్ పాల్గొన్నారు.

క్షత్రియ గోల్డెన్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో..

క్షత్రియ గోల్డెన్ గ్రూప్ సభ్యులు తమ కుటుంబ సభ్యులు పట్టణంలోని చిన్న బజార్ లక్ష్మీనారాయణ మందిరం వద్ద నుంచి బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ అమ్మవారికి జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పోహర్ కరుణ రాజ్ కరణ్, కర్తన్ గంగామణి గణేశ్యామ్, గటడి శకుంతల కిషన్, పోహర్ జమున మోహన్, జెస్సు లలిత ఆనంద్, సాత్ పుతే మంజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



బోధన్‌టౌన్: పట్టణంలోని శక్కర్‌నగర్, హనుమాన్ టేకిడీ చెక్కి క్యాంప్, ఆజాంగంజ్, ఆచన్‌పల్లి కాలనీల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి బోనం ఎత్తుకొని రాజరాజేశ్వరీ అమ్మవారికి సమర్పించి మొక్కలు చెల్లించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాలు బాగా వచ్చి పంటలు బాగా పండాలని వేడుకున్నట్లు తెలిపారు.

ఆధ్యాత్మికం..

కిసాన్‌నగర్‌లో..



బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌లో మోచి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా బోనాల పండగను నిర్వహించారు. బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. అనంతరం వన భోజనాలు చేశారు.

ఆర్మూర్‌టౌన్: సర్వ సమాజ్ ప్రజా ఐక్య సమితి నవనాథపురం, కాపు వర్గానికి చెందిన ఆరు పంతులు ఆధ్వర్యంలో పురుగు పోచమ్మ జాతర పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వస మాజ్ అధ్యక్షుడు ఆకుల రాజు, సదర్ క్యాషియర్ జాగిర్దర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాలు వచ్చి పంటలు సమవృద్ధిగా పండాలని కోరారు. కార్యక్రమంలో సదర్ క్యాషియర్ గొజురు శ్రీనివాస్, సదరులు కొడిగెల మల్లయ్య, రాజు, గంగూలీ, బాల్‌రాజు పాల్గొన్నారు.

చందూర్‌లో..



రుద్రూర్: చందూర్‌లో కుల సంఘాల ఆధ్వర్యంలో గ్రామ దేవతల పండగ నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్లం సాయరెడ్డి, ఎంపీపీ లావణ్యారాంరెడ్డి, జెడ్పీటీసీ అంబర్‌సింగ్, వైస్ ఎంపీపీ దశాగౌడ్, విండో చైర్మెన్ ప్యారం అశోక్ పాల్గొన్నారు.

రుద్రూర్‌లో..

రుద్రూర్: రుద్రూర్, వర్ని, చందూర్ మండలాల్లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. రుద్రూర్ మండలంలోని అక్బర్‌నగర్, రాణంపల్లి, చిక్కడపల్లి గ్రామాల్లో, వర్ని మండలం జాకోరా గ్రామంలో మహిళలు బోనాలతో ర్యాలీగా వెళ్లి అమ్మవారి సమర్పించారు.



గ్రామ దేవతలకు బోనాలు..

ఆర్మూర్‌టౌన్: ఆషాడమాసం చివరి ఆదివారం కావడంతో భక్తులు పెద్దమ్మ, నల్లమపోచమ్మ, మహాలక్ష్మీ ఆలయంలో బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి వనభోజనాలు చేశారు.

సాలూరలో..



బోధన్‌రూరల్(బోధన్): మండలంలోని సాలూర గ్రామంలో బోనాడ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామంలో బోనాల పండుగను పురస్కరించుకుని గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు మోనాలతో ఊరేగింపు నిర్వహించి గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దేవతలకు అభిషేకం



డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ మండల కేంద్రంలో గ్రామ దేవతలకు కొత్త గంగనీళ్లతో అభిషేకం చేశారు. వర్షాలు కురిసి గంగలోకి కొత్త నీళ్లు రావడంతో చివరి విడతగా డప్పులు, చేపల వలతో గోదావరికి వెళ్లారు. తెచ్చిన నదీ జలాలతో ఊరి దేవతలకు అభిషేకించి వన భోజనాలకు వెళ్లారు. ఇందులో గ్రామ సర్వసమాజ్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పంపిణీకి సన్నాహాలు



మోర్తాడ్ మండలం పాలెంలో ఇళ్ల స్థలాల పంపిణీ కోసం గతంలో సేకరించిన భూమి

మోర్తాడ్(బాల్కొండ): సొంతంగా ఇళ్లు లేని పేద, మధ్య తరగతి కుటుంబాల వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం గతంలో సేకరించిన స్థలంలో ప్లాట్లను కేటాయించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అన్ని గ్రామాల్లో స్థలాలను సేకరించారు. లే అవుట్ చేసి ఉంచినా తెలంగాణ ఆవిర్భావం తరువాత ఆ కార్యక్రమం అటకెక్కింది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చాక అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మిస్తామని చెప్పినా అన్ని చోట్లా వీలయ్యే పరిస్థితి లేకపోవడంతో గతంలో సేకరించిన స్థలాల్లో ప్లాట్లను కేటాయించాలని నిర్ణయించారు. సొంతంగా జాగా ఉండి ఇంటిని నిర్మించుకుంటే రూ.3 లక్షలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం గతంలో సేకరించిన స్థలాల్లో చాలా గ్రామాల్లో నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు నిర్వహిస్తున్నారు. మిగిలిన స్థలాల్లో ప్లాట్లు కేటాయించనున్నారు. సొంతంగా ఇళ్లు, స్థలం లేనివారు ప్లాట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

సినిమాలు	తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	మహావీరుడు – (తెలుగు) – 11.50, 06.45, 10.10 మిషన్ ఇంపాజిబుల్ (ఇం) – 3.15
స్క్రీన్-2 –	సామజవరగమన(తెలుగు)–10.00 4.10 రంగబలి (తెలుగు) 1.15 నాయకుడు – 7.10 ; బేబి – 10.25
స్క్రీన్-3 –	బేబి – 11.15, 2.50, 6.25, 10.00
స్క్రీన్-4 –	మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) – 11.00, 2.30, 6.00 9.30

'రోడ్డు వేసే వరకు దీక్షలు చేస్తాం'



రెంజల్(బోధన్): ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 1.54 కోట్లతో రెంజల్ నుంచి ఎడపల్లి మండలం బ్రహ్మణపల్లి వరకు బండల్ల రోడ్డు వేసే వరకు దీక్షలు కొనసాగిస్తామని రెంజల్ గ్రామ రైతులు వెల్లడించారు. రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్షలు ఆదివారం నాటికి 19 రోజులకు చేరుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు సరిగా లేకపోవడంతో నాట్లు వేసేందుకు కూలీలు ముందుకు రావడంలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో రైతులు చుక్కరాజుగౌడ్, కలికల శ్రీనివాస్, లోలపు ఒడ్డెన్న, దేశ్‌పేట్ పోశెట్టి, కొండల్‌వాడి శ్రీను, గౌరాజి మల్లారెడ్డి, అమ్రాది వెంకటి, హన్మాండ్లు పాల్గొన్నారు.